BHARATH SAMACHAR DIGITAL

3, డిసెంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

యువతికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్



భారత్ సమాచార్.నెట్, సంగారెడ్డి జిల్లా : కుటుంబ సభ్యులు ఉన్నప్పటికీ అనాథలా మరణించిన 20 ఏళ్ల యువతి బసుధ భుయాన్‌కు MDR ఫౌండేషన్ మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహించింది. 18 ఏళ్లకే ప్రేమ వివాహం చేసుకున్న బసుధ, 19 ఏళ్లకే ఒక చిన్న బాబు (సౌరవ్)కు జన్మనిచ్చింది. భర్త తాగుడుకు బానిసై వేధిస్తుండడంతో ఆమె ఇంటిని వదిలి బయటికి వచ్చి, చివరికి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో ఆ చిన్నారి సౌరవ్ ఇప్పుడు అనాథగా మారాడు. MDR ఫౌండేషన్ బాధ్యతగా బసుధ అంత్యక్రియలు నిర్వహించడంతో పాటు, ఆమె చెల్లెలు జశోధకు కూడా సరైన జాగ్రత్తలు, అవగాహన కల్పించింది.

© 2025 Bharath Samachar